తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
23 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా ఏర్పాట్లు



- నా 30 ఏళ్ల కొట్లాట అంతా రైతులు బాగుండాలనే
- అన్నింటిలో రాజకీయాలు చేయొచ్చు రైతుల విషయంలో అమానవీయం
- నాడు సాగు అంటే సంతోషం నేడు సంక్షోభం
- బి ఆర్ ఎస్ పాలనలో వ్యవసాయంలో వ్యయం పెరిగింది, సాయం తగ్గింది సరి చేస్తున్నాం
- జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు-2024 లో : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (జనం సాక్షి) సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వేయడానికి ఏర్పాట్లు చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.ఆదివారం యాదగిరిగుట్టలో జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కు 2024 ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయంలో రైతులకు వ్యయం పెరిగి , సాయం తగ్గిందని ,మేము సరి చేస్తున్నామని మంత్రి తెలిపారు.పల్లెలే ఈ దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మా గాంధీ నాటి కన్న కలలు సూచనలు సహకారం చేయాలనే దిశలో పాలన సాగిస్తున్నాం అన్నారు. కార్పోరేట్ వ్యవస్థ ఆగమనం వల్ల ఈ దేశంలో ఇప్పటికే సగం పల్లె టూళ్లు పల్లెదనం కోల్పోయి వట్టి ఊర్లు గా మిగిలియాయి అని తెలిపారు.జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన ఆధ్వర్యంలో 10 రాష్ట్రాల్లో ఎరువులు, మందులు లేకుండా సేంద్రియ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతుల జంటలకు పుడమీ పుత్ర అవార్డులు ఇవ్వడం గర్వంగా ఉందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం చాలా సంతోషం ఉందని వ్యక్తపరిచారు.నేటి కాల పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో.. వ్యయం పెరిగింది.. సాయం లేక రైతు మాయ మయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు.

ఒకప్పుడు సాగు అంటే సంతోషం..ఇవ్వాల సంక్షోభం అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతన్న బ్రతుకు బాగు చేయాలని 25 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ 2 లక్షల రుణమాఫీ చేసి తమ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అసెంబ్లీలో జరిగిన రైతు భరోసా చర్చలో నూ నేను భూమి ఉండాలే, రైతు ఉండాలే.. "రైతు అడక్కునేలా కాకుండా హక్కుగా భరోసా ఇవ్వాలని ప్రతిపాదించాలని వివరించారు.సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వెయ్యడానికి ఏర్పాట్లు చేస్తుంది వెల్లడించారు. అన్నింటిలో రాజకీయాలు చెయ్యొచ్చు కానీ.. రైతుల విషయలో రాజకీయం అమానవీయం అని నా భావన మంత్రి అభిప్రాయం వ్యక్తపరిచారు.నా ముప్పై యేండ్ల కొట్లాటంతా రైతులు బావుండాలనే..ఫ్లోరైడ్ తో పండించిన పంటలు అమ్ము కోలేక నా నల్లగొండ రైతులు పడ్డ ఇబ్బందులు, అవమానాలు మాములివి కాదు ఆవేదన చెందారు.ఈ ముప్పై యేండ్ల పారిశ్రామికీకరణ వల్ల మూసీ కాలుష్యమై నల్లగొండ ను చంపేస్తుంటే ఒక్కోరైతు పడుతున్న బాధ మాటల్లో చెప్పేది కాదు అన్నారు.అందుకే ఫ్లోరైడ్ ను శాశ్వతంగ తరి మేసేందుకు ఎస్ ఎల్ బి సి రసాయనాలతో నిండి క్యాన్సర్లకు కారణమవుతున్న మూసీన్ని శుద్ధీకరణ చేసేందుకు పూనుకున్నాం అని ప్రకటించారు.ఈ రెండు జరిగితే.. మన ఉమ్మడి నల్లగొండ రైతులంతా ధైర్యంగా వ్యవసాయం చేస్తారు అని వివరించారు.

ఇప్పటికే.. పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ కోసం బడ్జెట్ కేటాయించుకున్నాం అని తెలిపారు.మల్లన్న సాగర్,



కొండపోచమ్మ నుంచి బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి జిల్లా సస్యశ్యామలం చేస్తాం. వివరించారు.్న మహాత్మాగాంధీ "పల్లెలే ఈ దేశానికి పట్టుకొమ్మలు" రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమా ఆటోగ్రాఫ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు శాఖ, సినిమా ఆటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేట్ల ఆగమనం వల్ల ఈ దేశంలో ఇప్పటికే "సగం పల్లెటూళ్లు.. పల్లెదనం కోల్పోయి.. వట్టి ఊర్లుగా మిగిలియాయి..ఇవ్వాల మీరు 10 రాష్ట్రాల్లో ఎరువులు, మందులు లేకుండా సేంద్రియ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతుల జంటలకు పుడమీ పుత్ర అవార్డులు అందడం అభినందనీయమన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది



అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం చాలా సంతోషం అన్ని అన్నారు.ఒకప్పుడు సాగు అంటే సంతోషం..ఇవ్వాల సంక్షోభం అన్ని హితవు వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రైతన్న బ్రతుకు బాగు చేయాలని 25 లక్షల మంది రైతులకు సంబంధించిన 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవుత్వం అండగా ఉంటుందన్నారు. అసెంబ్లీలో జరిగిన రైతు భరోసా చర్చలోనూ నేను భూమి ఉండాలే, రైతు ఉండాలే.. "రైతు అడక్కునేలా కాకుండా హక్కుగా భరోసా ఇవ్వాలని ప్రతిపాదించానన్నారు. సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వేయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. రైతుల విషయలో ఎక్కడ కూడా అసంతృప్తి కాకుండా చూస్తామన్నారు.ఈ ముప్పై యేండ్ల పారిశ్రామికీకరణ వల్ల మూసీ కాలుష్యమై నల్లగొండను చంపేస్తుంటే ఒక్కోరైతు పడుతున్న బాధ మాటల్లో చెప్పేది కాదని దానికి అనుగుణంగా ఫ్లోరైడ్ ను శాశ్వతంగ తరిమేసేందుకు ఎస్ ఎల్ బి సి రసాయనాలతో నిండి క్యాన్సర్లకు కారణమవుతున్న మూసీని శుద్ధీకరణ చేసేందుకు పూనుకున్నామని అన్నారు.రైతులంతా ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపడుతామని అన్నారు.పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ కూడా త్వరలో పూర్తి అవుతుందన్నారు.మల్లన్న సాగర్, కొండపోచమ్మ నుంచి బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి జిల్లా సస్యశ్యామలం చేస్తామని మంత్రి అన్నారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్ ను సందర్శించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,జ, యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, యాదగిరిగుట్ట , భువనగిరి మున్సిపల్ చైర్మన్లు సుధ హెమెందర్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 30 వేల కిలోల నిషేధిత నల్లబెల్లం పట్టివేత...



తుంగతుర్తి డిసెంబర్ 22 (జనం సాక్షి) నిషేధిత నల్ల బెల్లం అక్రమంగా వాహనంలో తరలిస్తుండగా ఆదివారం తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల ఎక్స్ రోడ్డు వద్దఎక్సైజ్ . టాస్క్ ఫోర్స్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. ఈ మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా గో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు సూర్యాపేట జిల్లా టాస్క్ ఫోర్సు బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు ఈ తనిఖీల్లో భాగంగా 30 వేల కిలోల కిలోల నల్లబెల్లం 100 కిలోల పటిక 20 లీటర్ల నాటు సారాయిని అక్రమంగా MH26CH0075 నెంబర్ గల లారీ వాహనంలో తరలిస్తుండగా పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు అట్టి లారీ లో ఉన్న గంగారం అనే ఒక వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు ఏ2, ఏ3, లైన తమన వినీత్ , షైక్ ఫరూక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు ఈ సమావేశంలో తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత టాస్క్ ఫోర్సు సీఐ మల్లయ్య , ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి , రామకృష్ణ మరియు కానిస్టేబుల్ లు ఆంజనేయులు , కొండల్, ఇబ్రహీం,శ్రీకాంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు



## సేవాలాల్ బంజరా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా దేవీలాల్ ఎన్నిక

పాల్వంచ, డిసెంబర్ 22 (జనంసాక్షి) : హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన వేదికలో జరిగిన సేవలాల్ బంజారా సంఘ భారీ బహిరంగ సభలో రాష్ట్ర కమిటీ పాల్వంచక చెందిన దేవీలాల్ నాయక్‌ను సేవలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈమేరకు సంఘం వ్యవస్థాపాక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ దేవీలాల్ నాయక్‌కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సమస్యలపై తన పోరాటం ఉంటుందని జాతి శ్రేయస్సు కోసం పాటు పడతానని బంజారా జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు గాంధీ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన



హుజూర్ నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి): పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రాతఃకాలంలో భక్తుల గోత్రనామాలు, శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజ జరిపి మహిళా మణులు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. దోసపాటి నరసింహమూర్తి, శోభారాణి దంపతుల గృహం నుండి లక్ష కుంకుమను పుర వీధుల్లో ఊరేగింపుగా మేళ తళాలతో దేవాలయానికి చేర్చారు. తదుపరి గోదాదేవి మూలవరులకు పంచామృతాలతో, పంచసూక్తలతో అభిషేకం జరిపి పట్టు వస్త్రాలు పూలు, తులసి మాలలతో అలంకరించారు. తదుపరి 10 మంది రుత్వికులు వేద పఠనం చేయగా, పదిమంది అర్చక స్వాములు అమ్మవారికి లక్ష కుంకుమను అలంకరింపజేశారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో సహస్రనామ పూజ చేశారు. తర్వాత రుత్వికులను అర్చకులను భాగవత భక్తమండలి మహిళా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, స్థానాచార్యులు, మహిళలు వంకాయల పద్మ, గర్రె భారతమ్మ, వెన్న పద్మ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, డిసెంబర్ 22 (జనంసాక్షి) : మండల కేంద్రం పాల్వంచలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల 50వ వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాపించి 50 ఏళ్ళు పూర్తి చేసుకోవడం నేడు జరిగిన ఈ కార్యక్రమంలో నేను పాల్గొనగడం నాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇక్కడ చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నతస్థానాలు అధిరోహించి గుర్తింపు తెచ్చుకున్నారని రానున్న రోజుల్లో కూడా మరింత మంది ఈ కళాశాల నుండి పై స్థాయిలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగరాపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రంగారావు, భూక్యా విజయ్, హరి, సత్యనారయణ, వైఎస్ గిరి, రెహమాన్, జకరయ్య, సత్యనారాయణ, కరీం, లాల్ పాషా, ఆదినారాయణ, స్వవట్ వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఏర్పాటు అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఆర్యాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఏర్పాటు అభినందనీయమని సరస్వతీ విద్యా నిలయం కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన ఆర్యాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నతమైన మార్గంలో ముందుకు సాగాలని అన్నారు.సరస్వతీ విద్యా నిలయం పునర్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యని అందిస్తామని అన్నారు.ఆర్యాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు క్రికెట్,స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ నేర్పిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్లబ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై పచ్చదనాన్ని ముందు భవిష్యత్ తరాలకు అందిస్తామనడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మురళిదర్ రెడ్డి, కౌన్సిలర్ షఫీ ఉల్లా, ఆర్యాస్ ఎస్ఎస్ కె ప్రెసిడెంట్ కొల్లు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కొణతం రాజేష్, జనరల్ సెక్రటరీ తాడోజు వెంకటరమణ, వెంకటేష్, శ్యాంప్రసాద్, సాయి, అలీ, శ్రీకాంత్,మల్లి, ప్రవీణ్, శీను, రాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం



నేరేడుచర్ల,డిసెంబర్ 22(జనంసాక్షి) : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం జాతీయ గణిత దినోత్సవాన్ని నేరేడుచర్ల ఎస్టీ హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గణిత మేలుకువలు తెలుసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణిత మేధావులుగా తయారు కావాలని కోరారు.అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను బహుకరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయులు ఏనుగు సురేష్ రెడ్డి మృతికి జర్నలిస్టు సంఘాల సంతాపం

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (జనం సాక్షి)
సీనియర్ పాత్రికేయులు ఏనుగు సురేష్ రెడ్డి అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికిభువనగిరి పట్టణంలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, వ్యాపారులు, ఉద్యోగులు, సామాజిక ఉద్యమకారులు,పార్టీలతో పాటు, పాత్రికేయులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వివిధ యూనియన్ ల నాయకులు ఘనంగా నివాళులర్పించారు.సురేష్ రెడ్డి మృతి కలచివేసిందని సహచర పాత్రికేయ మిత్రబృందం మౌన రోధనకు లోనయ్యారు. సురేష్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని రాజకీయ పార్టీ నాయకులు మీడియా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. సురేష్ రెడ్డి మృతదేహానికి రాజకీయ పార్టీలు పాత్రికేయులు నివాళులర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులు కొలుపుల అమరేందర్, ఏవి కిరణ్, కంచి మల్లయ్య, జర్నలిస్ట్ మడికొండ మల్లేష్ అధ్యక్షుడు జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జీవి శ్రీనివాస్, ఎంబ నర్సింలు, గోవర్ధన చారి, దొంత సత్యం, తాళ్ల భాస్కర్ , పోతంశెట్టి కరుణాకర్ ,గడ్డమీది చంద్రం, చకిలం సురేందర్ రావు,పాశం నవీన్, జహంగీర్, కూరెళ్ళ మల్లేష్, రామకృష్ణ, మాటూరి వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర్, , , భువనగిరి మల్లేశం, సతీష్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, గడ్డం సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సక్రు నాయక్, కొత్త ఆంజనేయులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏడేళ్ళ చిన్నారి కి శాస్త్రీయ నృత్య లో నంది అవార్డు



ఆత్మకూరు ఎస్..జనం సాక్షి
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన 7ఏళ్ల చిన్నారి బుర్రి లక్ష్మి సాయి కి శాస్త్రీయ నృత్య%శీ% భారత నాట్య ప్రదర్శన లో ఆదివారం నంది అవార్డు లభించింది.హైదరాబాద్ ఆదర్శ కళానిలయం శాస్త్రీయ నృత్య నిరాజనం వారు నిర్వహించిన కార్యక్రమం డాక్టర్ దేవులపల్లి రామానుజారావు కళామందిరం, తెలంగాణ సరస్వతి పరిషత్ ట్రస్ట్ భవన్ లో నిర్వహించారు ఈ కళా ఉత్సవాలలో ఆత్మకూర్ ఎస్ కు చెందిన బుర్రీ క్రాంతి మౌనిక ల కూతురు చిరంజీవి బుర్రి లక్ష్మీ సాయి కి భరతనాట్య కళా ప్రదర్శనలో అవార్డు లభించింది.ముఖ్య అతిథులు, సరస్వతి ఉపాసకులు, న్యూమరాలజిస్ట్, దేవజ్ఞ శర్మ చేతుల మీదుగా చిరంజీవి బుర్రి లక్ష్మి సాయికి నంది అవార్డు ,మెడల్ మరియు ప్రతిభా సర్టిఫికెట్ ను పొందారు. ప్రముఖ గ్రామీణ ఘంటశాల గా గుర్తింపు పొందిన బుర్రీ వెంకటేశ్వర్లు కుమారుని కూతురు లక్ష్మి సాయి ప్రస్తుతం హైదరాబాద్ 3వ తరగతి చదువుతున్నారు. లక్ష్మి సాయి తండ్రి క్రాంతి ప్రైవేటు ఉపాధ్యాయులు గా పని చేస్తున్నారు.

# టిఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగింది..

### తాటికొండ సీతయ్య.. మాజీ ఎంపీపీ

తుంగతుర్తి డిసెంబర్ 22 (జనంసాక్షి)
గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఎలా ఉంది. ఇప్పుడు ఎలా ఉంది అని అన్నారు మాట్లాడుతూ సమైక్య పాలనలో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచిన గ నియోజక వర్గాన్ని వెనుక బాటుకు గురి చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కిషోర్ కుమార్ కేసీఆర్ నాయకత్వం లో మంత్రిగా జగదీష్ రెడ్డి పూర్తి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు అంతకుముందు నియోజకవర్గం కరువు కాటాకాలతో రాజకీయ అలజడులతో అభివృద్ధికి దూరంగా ఉందని అన్నారు . ఎస్సారెస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం జలాలను అందించి. 24గంటలు కరెంట్ ఇచ్చి రైతులకు రైతు బంధు అందించిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు. నియోజకవర్గకేంద్రంలో 100పడకల ఆసుపత్రి.. అదనపు తరగతి గదులు మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీరు అందించారని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేశారని అన్నారు కెసిఆర్



ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి చేరాయని అన్నారు . అబద్దాల ఆరు గ్యారంటీలా పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఏర్పాటు

**క్రీడా ప్రతిభను గుర్తించి ప్రతిభావంతులుగా చేయడమే లక్ష్యం**

**క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తెలిపారు.జిల్లా కేంద్రంలో ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఏర్పాటు సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొణతం రాజేష్, జనరల్ సెక్రటరీ వెంకటరమణతో కలిసి మాట్లాడారు.గ్రామీణ స్థాయి నుండి దేశవాళి స్థాయికి క్రీడాకారులు ఎదగాలని అన్నారు. సూర్యాపేట పట్టణంలో మొదటిసారిగా స్పోర్ట్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు స్పోర్ట్స్ క్లబ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మారుమూల ప్రాంతాలలోని క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రతిభావంతులుగా చేయడమే లక్ష్యమని అన్నారు.ఆటలతో పాటు పర్యావరణ పరిరక్షణ, పేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పిస్తామని చెప్పారు. సామాజికపరమైన అన్ని అంశాలకు క్లబ్ వేదిక కానున్నట్లు పేర్కొన్నారు.అనంతరం క్లబ్ సభ్యులకు జెర్సీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్, మహేష్,నాని, శ్రీకాంత్, అలీ, ప్రవీణ్, రాజు, మల్లి, శ్రీను, శ్రీమాన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం..

### దోనకొండ రమేష్... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు..



తుంగతుర్తి డిసెంబర్ 22 (జనం సాక్షి)
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దోనకొండ రమేష్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామానికి చెందిన గోగుల ఉప్పలమ్మ. బిక్కి శివశరణ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. దీంతో గోగుల ఉప్పమ్మకు 60 వేల రూపాయలు శివ చరణ్ కు 40 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో రెండుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. ప్రస్తుత శాసనసభ్యుడు మందుల సామేలు ఈ ప్రాంత బిడ్డగా ఉంటూ నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రితోపాటు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వివరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత మందుల సామెల్ కు దక్కిందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధి విషయంలో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేకమందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దోనకొండ సంధ్య. నగరికంటి విజయ్. కాంగ్రెస్ నాయకులు చెర్వీరాల రాములు. వగల గాని దశరథ. ఓర్సు వెంకన్న. లింగయ్య అయోధ్య దాచేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

హుజూర్ నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి):
ఇటీవల కాలంలో హుజూర్ నగర్ లో అకాల మరణం చెందిన గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ ఆఫీస్ సబార్డినేట్ ఇందిరాల నాగరాజు కుటుంబానికి కోదాడ డివిజన్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున రూ. 13000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి భవిష్యత్తులో కూడా పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు కూడా అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కామల్ల దుర్గారావు, హుజూర్ నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఉప్పల బోసు బాబు, మొలుగూరి నాగరాజు, ఇందిరాల రాము, సీతారాములు, సుధాకర్, సైదులు, ఉపేందర్, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## మాలల హక్కుల కోసం అహర్నిశం కొట్లాడిన మహనీయుడు పివి రావు

భద్రాచలం డిసెంబర్ 22 (జనంసాక్షి):
మాలల హక్కుల కోసం అహర్నిశ్యం కొట్లాడిన మహనీయుడు పివి రావు అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ అన్నారు.ఆదివారం స్థానికభూపతి రావు కాలనీలో మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పీవీ రావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలనే పివి రావు మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడని, పివి రావు తన ఐఎస్ క్యాడర్ని కూడా లెక్క చేయకుండా మాలల హక్కుల కోసం ఎంతో కష్టపడి సుప్రీంకోర్టులో వేసిన వర్గీకరణ 2004లో కొట్టేసిన ఘనత పివి రావు దక్కిందన్నారు. సి బి ఎన్ కి రాజకీయ భవిష్యత్తు లేకుండా మాలలు చేస్తారని, పివి రావు వర్ధంతి జయంతులు అన్ని రాష్ట్రాల్లో జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్, గంగారావు, రమేష్, ఝాన్సీ, స్వరూప, సంకీర్తన, గంగమ్మ, శ్రీను, కందుల పాపయ్య, చిట్టి బాబు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ మెరిట్ స్కూల్లో కోలాహాలంగా గణితశాస్త్ర దినోత్సవసంబరాలు



పెనుబల్లి, డిసెంబర్ 22(జనం సాక్షి)
శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకల సందర్భంగా మ్యాథమెటిక్స్ డే సంబరాలుఆదివారం పెనుబల్లి మండలం వి ఎం బంజర్అరుణోదయ మెరిట్ స్కూల్ లో ఘనంగా, కోలా హాలంగా నిర్వహించారు,ఈ సందర్భంగావిద్యార్థులు తయారు చేసిన మ్యాథ్స్ కు సంబంధించి చాట్స్ ,ప్రాజెక్ట్ వర్క్స్ ,డ్రాయింగ్ కనువిందు చేశాయి, శ్రీనివాస రామానుజన్ ని ఉద్దేశించి, ఎస్సై రైటింగ్ రాసి విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు, ఏ డి ఎం ఎస్ క్విజ్ కాంపిటీషన్ లో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు, శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్డులలో ప్రథమ బహుమతి పొందిన వై శ్వేత చంద్ర కు ప్రైజ్ మనీ రూ.500 ఇవ్వడం జరిగింది . అన్ని కాంపిటీషన్స్ లో గెలుపొందిన వారికి గణిత శాస్త్ర ఉపాధ్యాయ బృందం, మెనేజ్ మెంట్ బహుమతులు అందించారు,ఈ సందర్భంగాగణిత శాస్త్ర ఉపాధ్యాయులను విద్యార్థులు పూలు, శాలువాతో సత్కరించారు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మ్యాథ్స్ డే ప్రత్యేకతను తెలియజేశారు ,అరుణోదయ మెరిట్ స్కూల్ డైరెక్టర్ బి. శంకర్ ,వి .శ్రీను, ప్రిన్సిపాల్ నేతాజీ ప్రసాద్ మ్యాథ్స్ డే విధివిధానాల గురించి మాట్లాడుతూతమ అనందాన్ని విద్యార్థులతో పంచుకున్నారు.

## లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

### గుండెలపై భార్య ఫోటో అతికించుకొని ఆత్మహత్య

భద్రాచలం, డిసెంబర్వ 22 (జనంసాక్షి) పట్టణంలోని చప్టదిగువ ఏరియాలోని ఒక లాడ్జిలో వీరస్వామి అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పాల్వంచ, వికలాంగుల కాలనీకి చెందిన పద్దం వీరస్వామి, వృత్తి రీత్యా కారు డ్రైవర్ అని సమాచారం. వీరస్వామి ఆత్మహత్యకు పాల్పడే ముందు తన భార్య ఫోటో తన గుండెలపై అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. వీరస్వామి భార్య సైతం మరణించినట్లు తెలుస్తుంది. భార్య మృతితో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ - టీఎస్

### యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి



హుజూర్ నగర్, డిసెంబర్ 22 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను టీఎస్ యుటిఎఫ్ హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని , ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందనీ , రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. అదేవిధంగా "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావు, "విద్యలో రాజ్యాంగ విలువలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాద కులు డాక్టర్ కే శ్రీనివాస్, "జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం" అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జే ఎన్ యు జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ చిక్కుళ్ల గోవిందు, హుజూర్ నగర్, మఠంపల్లి మండలాల బాధ్యులు ఏ రాజశేఖర్ రెడ్డి, జె.కిరణ్ బాబు, వి. రామకృష్ణ, ఎం . రాజశేఖర్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఐ. జ్యోతి, ఆర్. రామకృష్ణ, జి. స్రవంతి, గోవింద శ్రీను, ఎం. చంద్రశేఖర్, చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పి.వీరాస్వామి, ఇ .చిరంజీవి, డి.శ్రీనివాస రెడ్డి, కె.చంద్రశేఖర్, ఎ.వీరస్వామి, ఆర్.నర్సయ్య, ఎట్క.నాగమణి, పచిపాల సైదులు, ఎ.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహొత్సవం



నల్లగొండ రూరల్, డిసెంబర్ 22, (జనంసాక్షి)
నల్గొండ పట్టణంలోని చర్లపల్లి లో శ్రీ శ్రీ శబరిగిరీష హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా అయ్యప్ప పడిపూజ మహొత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అయ్యప్పను వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిన్నపురెడ్డి జాన్ రెడ్డి,పిన్నపరెడ్డి నవీన్ రెడ్డి,ఎం మధుసూదన్ రెడ్డి,పి.శ్రీనివాస్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన వితరణ చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రహరీ, వసతిగృహం నిర్మాణానికి భూమిపూజ.

బూర్గంపహాడ్ డిసెంబర్ 22 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కొలువైన శ్రీశ్రీశ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ ప్రహరీ, పూజారి వసతిగృహం నిర్మాణాలకు సంబంధించి ఆలయ అధ్యక్షుడు కణసాని కృష్ణమాచార్య, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు అందించిన సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, త్వరలోనే ఈ నిర్మాణాలను పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు జక్కం ఉమామహేశ్వరరావు, బెజ్జంకి కనకాచారి, అక్కెర భాస్కరాచారి, కందుకూరి శ్రీనివాసాచారి, లక్కోజు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రామసీత, లక్కోజు నర్సింహారావు, కణసాని జనార్ధనాచారి, మాధవాచారి తదితరులు తెలిపారు.





## మోహన్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22(జనం సాక్షి):
మండలంలోని కనుముక్కల గ్రామానికి చెందిన దేవరపల్లి మోహన్ రెడ్డి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట రమణారెడ్డి, కోట అజిత్ రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి, కోట శ్రీనివాసరెడ్డి, కోటా రంగారెడ్డి, దేవరపల్లి జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### టీపీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఆరోగ్యం, శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు.యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని అన్నారు.రాష్ట్ర స్థాయిలో గెలుపొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు, మండల కార్యదర్శి ఇమామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు జరిగే బిసి ఐక్యవేదిక సమావేశాన్ని
# జయప్రదం చేయండి

భద్రాచలం, డిసెంబర్ 22 (జనంసాక్షి):
భద్రాచల పట్టణంలో మంగళవారం జరిగే బీసీ ఐక్యవేదిక సమావేశం జయప్రదం చేయాలని ఐక్యవేదిక కో కన్వీనర్ తాళ్ల రవికుమార్ తమ్మల వెంకటేశ్వరరావు కడియం రామాచారి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన బీసీ ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఐఏఎస్ తెలంగాణ ఇంటెలెట్యూవల్ ఫారం అధ్యక్షులు చిజిరంజీవులు , బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సంగెమ్ సూర్యారావు ఐక్యవేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ సభకు బీసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బలిశెట్టి రంగారావు,బండారు నాగేశ్వరావు, అనుగోజు నర్సింహాచారి, మల్లు యాదవ్, కోపానతి శాంతరావు, అనుమల్ల గంగాధర్ రాగం నిర్మలనాథం, ఏకుల రామచంద్రరావు, గండేపల్లి హనుమంతరావు, విజ్జగిరి కిరణ్, కొమ్మనపల్లి ఆదినారాయణ, దేవరపల్లి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను
# విరమింప చేయాలి..

**– టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రామాచారి**

భద్రాచలం, డిసెంబర్ 22 (జనం సాక్షి):
గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన, బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, సెలవులను వర్తింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## కేజీబివి టీచర్ల సమస్యలు పరిష్కరించి టిచర్ల ను విధుల్లో కి తీసుకు రావాలి

**-టీచర్ల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీబీవీ ముందు విద్యార్థినీల ఆందోళన**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ డిమాండ్**

ములకలపల్లి, డిసెంబర్ 22 జనంసాక్షి:
కస్తూర్బా గాంధీ హాస్టల్లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించి వారిని వెంటనే వీధిలోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు దిగడంతో కేజీబివి లో విద్యా ను బోధించేవారు కరువయ్యారని అన్నారు.చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. కేజీబీవీ లో పనిచేసే డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు భోజనం సరిగా లేక విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 12 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజీ నాయకులు పల్లవి, ఝాన్సీ, సమీర, కేజీబీవీ,దివ్య, స్వాతి, నందిని,దీపిక,విద్యార్థినీలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

ములకలపల్లి, డిసెంబర్ 22 జనంసాక్షి:
డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో నల్లగొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ములకలపల్లి మండల సహా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ గారు ఉపాధ్యాయులను కోరారు. ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యలపై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం కిషోర్, ప్రధాన కార్యదర్శి యల్. అశోక్ జిల్లా కార్యదర్శులు పద్మారాణి , ఎం రాజేశ్వరరావు, కోశాధికారి కె శ్రీరామ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె లత, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రహీం, కవిత, తదితరులు పాల్గొన్నారు.






## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్

కల్లూరు డిసెంబర్ 22(జనం సాక్షి)..
కల్లూరు మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు లతో కలిసి ఆదివారం పరామర్శించారు. కల్లూరు పట్టణానికి చెందిన- కాంగ్రెస్ నాయకులు దారా రంగా తండ్రి దారా గాంధీ తీవ్రమైన అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ మధిర రోడ్డు ప్రాంతంలో నివాసముంటున్న దారా రంగా స్వగృహానికి చేరుకొని ధార గాంధీని పరామర్శించి ఆరోగ్య విషయాలు పొందుతున్న వైద్య సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లింగాల గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య సేవల విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో తాళ్ల వెంకటేశ్వరరావు పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమం లో దార రంగా, దారా శ్రీనివాసరావు, భూక్య శివకుమార్ నాయక్, దేవరపల్లి మంగపతి రావు, కాంతారావు తదితరు లు పాల్గొన్నారు.

### శ్రీ మారెమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు డిసెంబర్ 22(జనంసాక్షి):
కల్లూరు మండల పరిధిలోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్ సమీపానగల శ్రీ మారెమ్మ తల్లీ మూడవ వార్షికోత్సవ జాతర ముగింపు ఆదివారం శ్రీ మారమ్మ తల్లి వార్షికోత్సవ ముగింపు పూజా కార్యక్రమాల్లో డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ప్రారంభించారు. మారమ్మ తల్లి గుడి నిర్మించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా మేచర్ల మల్లేశ్వరావు మరియమ్మ దంపతుల ఆధ్వర్యంలో వారి వారి కుమార్తె ఎక్సైజ్ సీఐ రాధమ్మ పర్యవేక్షణలో మారెమ్మ అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి, కల్లూరు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్ చౌదరి, పేరువంచ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి, నోటి కృష్ణారెడ్డి ,రాజబోయిన శ్రీను, పరిమి భరత్ పాప బత్తిని నగేష్,, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడే తుంగతుర్తి లో క్రిస్మస్ సంబరాలు ( ప్రేమ విందు)..

తుంగతుర్తి డిసెంబర్ 22 (జనం సాక్షి)
నేడు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్స్ లో ఉదయం 10 గంటలకు క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున ప్రేమ విందు ఏర్పాట్లు చేసినట్లు తాసిల్దార్ దయానంద్ తెలిపారు ఈ క్రిస్టమస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు హాజరు కానున్నారని తెలిపారు కావున క్రైస్తవ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం

**రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై వైద్య సేవలు పొందుతున్న మిత్రుడు కన్నె కంటి రవికుమార్ ను విజయవాడలో పరామర్శించి ఆర్థిక సహకారం అందించిన క్లాస్మేట్ మిత్రులు..**



కల్లూరు డిసెంబర్ 22(జనం సాక్షి) తమ చిన్ననాటి స్నేహితుడు 1984. 85 సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ మేట్ కన్నకంటి రవికుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయి విజయవాడలో వైద్య సేవలు పొందుతున్న సమాచారం తెలుసుకున్న సహచర మిత్రులు షేక్ ప్యారి, సయ్యద్ నబీ, బొల్లం రామారావు, షేక్ అఫ్జల్ పాషా ఆదివారం విజయవాడ చేరుకొని రవికుమార్ను పరామర్శించారు.ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్య సేవల నిమిత్తం క్లాస్మేట్స్ సహకారంతో 25 వేల రూపాయల నగదును రవికుమార్ ,కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. క్లాస్మేట్స్ మిత్రుల అందరి తరపున రవికుమార్ సంపూర్ణ ఆరోగ్యం తో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలో ని పడమరలోకవరం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు కన్నెకంటి కృష్ణార్జున రావు కుమారుడు, కన్నె కంటి రవికుమార్ 2024వ సంవత్సరం జూన్ 29వ తేదీన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వెళ్ళాడు. పనులు ముగించుకొని తిరిగి ద్విచక్ర వాహనంపై కల్లూరు వస్తున్న నేపథ్యంలో పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం లో డంపింగ్ యార్డ్ సమీపన సాయంత్రం సుమారు 3 గంటల సమయంలో ఆకస్మత్తుగా కుక్కల గుంపు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాయి. దీంతో రవికుమార్ ద్విచక్ర వాహనంతో సహా ఆర్ అండ్ బి రహదారికి ప్రక్కన కిందపడిపోయి నాడు. ఈ ప్రమాద ఘటనలో రవికుమార్ మెడ భాగంలో స్పైనల్ కాట్ దెబ్బ తినటం, కాళ్లు, చేతులు, శరీరం స్పర్శ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు ప్రమాదం జరిగిన విషయం గమనించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 108 ద్వారా ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రికి తరలించి మెడభాగంలో స్పైనల్ కార్డ్ వద్ద నరాలు నలిగిపోయి దెబ్బ తిన్నాయి. దీంతో సుమారు మూడు లక్షల రూపాయలతో మేజర్ ఆపరేషన్ చేయడం జరిగింది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అనంతరం స్వగ్రామం లోకవరం తరలించారు. కాళ్ల చేతులు శరీర భాగాలు స్పర్శ కోల్పోయి స్వగృహంలో బెడ్ పైనే కదలలేని స్థితిలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికంగా ఫిజియోథెరపీ చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు. దీనికి తోడు రవికుమార్ కు నడుము వెనక భాగంలో ఇన్ఫెక్షన్ వచ్చి బోన్ కి అటాచ్ కావడంతో పరిస్థితి క్రిటికల్ గా మారింది. దీంతో వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు విజయవాడలోని కానూరులో గల నాగార్జున హాస్పిటల్ కు మెరుగైన వైద్యం కోసం తరలించారు. కొంతకాలం ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన తర్వాత. ప్రస్తుతం విజయవాడలో నే పోరంకి గ్రామంలో నివాస గృహము అద్దెకు తీసుకుని ఇంటి వద్దనే డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య సేవలు ఫిజియోథెరపీ చేపిస్తున్నారు. ప్రస్తుతం నడవలేని స్థితిలో బెడ్ పైనే ఉన్నాడు. చేతులకు స్పర్శ వచ్చి కొంతవరకు పనిచేస్తున్నాయి. సుమారు ఆరు నెలల పాటు వైద్య సేవలు అందించినట్లయితే సాధ్యమైనంత వరకు ఆరోగ్యం కుదురుపడవచ్చు అని వైద్యులు తెలిపారని రవికుమార్, అతని కుటుంబ సభ్యులు తెలిపారు.



# అమిత్ షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

పెనుబల్లి, డిసెంబర్ 22 (జనంసాక్షి)
భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాపార్లమెంట్ లోఅభ్యంతర కర వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం వి ఎం బంజర్ లోఅంబేద్కర్ విగ్రహం వద్ద పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు,ఈ సందర్భంగా రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలని,హెూం మంత్రిగా అమిత్ షాను తొలిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతిని పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి చిన్న నరసింహారావు, కీసర శ్రీనివాసరెడ్డి,మాళోత్ రాధా కృష్ణ, కాకా వెంకటేశరావు,గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కు మార్ ,ఈడా కమలాకర్,మేక తొట్టి కాంతయ్య, గోదాచెన్నారావు, వంగా నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పివి రావు వర్ధంతి

భద్రాచలం డిసెంబర్ 22, (జనం సాక్షి):
పట్టణంలోని ఏం సి కాలనీలో పివి రావు కాక వెంకటస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు హాజరై ఏఎంసీ కాలనీలోని వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం కూనవరం రోడ్డులోని వృద్ధాశ్రమంలో పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి ఇరువురి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, జయరాజు, మంజు వాణి, జయమ్మ రుతమ్మ, నాగమణి, సుబ్బలక్ష్మి, నాలారపు రాజు, బర్ల రామకృష్ణ, దాసరి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయండి..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం**



పినపాక, డిసెంబర్ 22 (జనం సాక్షి):
ఈరోజు పినపాక మండలం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం కోరారు. ఆదివారం ఆయన ఈ. బయ్యారం క్రాస్ రోడ్లో గల పార్టి కార్యాలయం లో మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు పినపాక మండలం పొట్లపల్లి లో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారని, ఈ పర్యటనలో భాగంగా వాలీ బాల్ పోటీలు ప్రారంభిస్తారని తెలిపారు. కావున మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



బోనకల్ ,డిసెంబర్ 22 (జనం సాక్షి):
మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోనకల్ , ఖమ్మం పరిసర ప్రాంతంలోనా రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులు చలి తీవ్రత తో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందించడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒక వైపు చలి మరోవైపు డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున బోనకల్ ,ఖమ్మం పట్టణంలో పరిసర ప్రాంతంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాగి ఫౌండేషన్ ను అభినందించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నారు.

# ప్రింట్ మీడియా సభ్యులకు క్రిస్మస్ కానుక అందజేసిన కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి



బూర్గంపహాడ్ డిసెంబర్ 22 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా సభ్యులకు పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి క్రిస్టమస్ పండగ సందర్భంగా కానుకను అందించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులకు సుమారు 25 వేల రూపాయల విలువచేసే నూతన వస్త్రాలుతో పాటు గిఫ్ట్ ను అందించారు. గత 25 సంవత్సరాల నుండి క్రిస్టమస్ పండగ సందర్భంగా సెమి క్రిస్టమస్ వేడుకల భాగంగా 150 మందికి చీరలు పంపిణీ చేస్తూ అందరి ఆదరణ పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయంలో ఆమె చేసిన సేవలు మండల కాంగ్రెస్ నాయకులే కాకుండా జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడా అభినందించేవారన్నారు. ఒకపక్క పార్టీలో కీలకంగా పనిచేస్తూ మరొక పలు సందర్భాలలో నిరుపేదలకు అండగా ఉంటూ సేవలు చేయటం ఆనందదాయకమన్నారు. ఆమెను ప్రింట్ మీడియా నుండి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుగుణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, జి ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఫేస్ టు కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు

**భవిష్యత్తులో కాలనీలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం**

**మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు**



ఖమ్మం రూరల్, డిసెంబర్ 22:(జనం సాక్షి )
మండలంలోని ఇందిరమ్మ కాలనీ వెంకటగిరి ఫేస్ 2 కు అభివృద్ధి పనుల కోసం ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు పేర్కొన్నారు.ఆదివారం రూరల్ మండలంలోని ముస్లిం మైనరటి ఇంధిరమ్మ కాలనీలో చిన్న వెంకట గిరి (పేస్) 2 లో మజ్జిద్ - ఏ - మదిన ఇస్తామా సందర్భంగా (ధర్మికా సభ) కు జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరినాధ్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో స్థానిక వెంకటగిరి గ్రామపంచాయతీ పరిధి కాలనీలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేదన్నారు.ఈ కాలనీవాసులు తమ సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా కోటి 62 లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు. గతంలో ఎ ప్రభుత్వం ఇలాంటి సమస్యలు పరిష్కరించకపోగా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. దీంతో ఆ కాలనీవాసులు విసిగిపోయారని,గత ఎన్నికలలో పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నిలిచి గెలిపించడంలో తమ వంతుగా కృషి చేశారన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి ఆ కాలనీ అభివృద్ధిపై దృష్టి సాధించారని తెలిపారు.కాలనీ వాసుల కనీస మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయించారని భవిష్యత్తులో ఈ కాలనీకి నీటి సమస్యలు విద్యుత్ సమస్యలు తదితర సమస్యలు తలెత్తకుండా అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దామల కిరణ్ కూమార్, మజ్జిద్ - ఏ ఖమ్మం రూరల్ ప్రెసిడెంట్ యాసీన్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ సెక్రెటరీ మౌలాలి ట్రెజరీ ఎస్.కె జబ్బర్ కాలనీ 2 వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సమ్మేళనంతో ఒక్కటైన సారపాక లంబాడీలు

- లోకల్ ముద్దు బయటి వాళ్లు వద్దు
- 30 సంవత్సరాలు సర్పంచ్ గా ధరావత్ రాజు, ధరావత్ చందు నాయక్

బూర్గంపహాడ్ డిసెంబర్ 22 (జనంసాక్షి) భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలోని రాజు తండా, గాంధీనగర్, విజయనగర్ కాలనీ, భాస్కర్ నగర్, శ్రీరాంపురం, మసీదు రోడ్డు, బసవప్ప క్యాంపు, ముత్యాలమ్మపేట అన్ని కాలనీలా లంబాడి ప్రజలు ఏకమై సుమారు 4 వేలమంది లంబాడీలు పాల్గొని బంజారా సమ్మేళన కార్యక్రమాన్ని పుష్కరవనం గద్దెల దగ్గర పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదట గాంధీనగర్ సేవాలాల్ మందిరం నుండి పూజలు నిర్వహించి, భాస్కర్ నగర్ నుండి, ముత్యాలమ్మ గుడి వరకు భారీ సంఖ్యలో యువకులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఐ టి సి బి పి యల్ స్కూల్ దగ్గరకు చేరుకొని, ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్, సివాలాల్ సేన్ నాయకులు అజ్మీర వెంకన్న, జరుకుల బద్రు లను ఘనంగా స్వాగతం పలికి ర్యాలీగా లంబాడి సాంస్కృతిక ఆటపాటలతో వేదిక వద్దకు చేరుకున్నారు. అజ్మీర రాంజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సారపాక గ్రామంలో సుమారుగా '30' సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగిన ధరావత్ రాజు (లేటు), ధరావత్ చందు నాయక్ సేవలను కొనియాడి లంబాడి జాతి 850 సంవత్సరాల చరిత్ర గల జాతి అని అన్నారు. స్థానిక పెద్దలు రాంజి, బరమావత్ కిషన్, భూక్య నంద్య మాట్లాడుతూ అందరు కలిసి మెలసి వుండి స్థానికులనే గెలిపించుకోవాలి వద్దు అన్నారు. మాజీ సర్పంచ్ ధరావత్ చందు, నాయక్ మాట్లాడుతూ సారపాక గ్రామం కు ఓ గ్రామంనుండి ఈ రోజున అంచెలంచలుగా జనాభా పెరిగి ధరావత్ రాజు సారధ్యంలో అనేక కాలనీలు కులాలకు మతాలకు అతీతంగా స్థలాలు పంచి, ఇటు రాజీవ్ నగర్ నుండి అటు తాళ్లగుమ్మూరు వరకు ఈ గ్రామంలో 80 శాతం ఇండ్లు కట్టుకునేలా కృషిచేసి అనేక కష్ట నష్టాలకోర్చి, గ్రామాన్ని తీర్చిదిద్దారని, ఈ గ్రామాన్ని తిరిగి అన్ని చేయడానికి ప్రజలు 10 సంవత్సరాలు తనను సర్పంచ్ గ ఎన్నుకొని వంటి చేత్తో గెలిపించారన్నారు. ప్రజలకు పనిచేసి రుణం తీర్చుకున్నానని అన్నారు. సరపాక ప్రజలు సహృదయంతో ఉన్నారని మనం కూడా గ్రామంలోని అన్ని కులాల వారిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ లంబాడీల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలు ఐటిడిఏ లను ఉపయోగించుకోవాలని యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఉన్నత చదువులు అధిరోహించాలని, అందరూ గర్వపడేలా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జరుకుల బద్రు నాయక్, సప వత్తు జగన్, యువకులు రాంబాబు రఘు శివ సురేష్ నాయక్, యేసు, విక్రం, భూక్య రాంబాబు, శ్యాం, వెంకన్న, సమీర్, లక్ష్మణ్, వివిధ శాఖల నుండి లంబాడి అధికారులు, ఉపాధ్యాయులు భీమా, మాజీ ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో బంజారాలు హాజరయ్యారు.







## ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

-దైవచింతనతో మానసిక ప్రశాంతత

-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

రమావత్ రవీంద్ర కుమార్

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు

దేవరకొండ, డిసెంబర్22(జనం సాక్షి) ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణములో అయ్యప్ప దేవాలయంలో పడి పూజ సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, చంద్రమౌళి గురుస్వామి, రమావత్ మోహన్ కృష్ణ, రమావత్ తులిసిరం, వడ్త్యా బలు, పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు.

## మునుగోడు నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జిల్లా శంకర్..



మర్రిగూడ, డిసెంబర్ 22, ( జనంసాక్షి): మునుగోడు నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లికి చెందిన జిల్లా శంకర్ నూతనంగా ఎన్నిక య్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. కో కోఆర్డినేటర్గా నగేష్ ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కోఆర్డినేటర్ రాహుల్, మునుగోడు మండల కోఆర్డినేటర్ చింటు, నాంపల్లి మండల కోఆర్డినేటర్ సైదయ్య. సంస్థాన్ నారాయణపురం కోఆర్డినేటర్ గణేష్ చౌటుప్పల్ మండల కోఆర్డినేటర్ జగన్, వెంకట్ నారీ, వడ్డే విజేయ్. ఇరిగి తిరుమల్, తిరుమణి గణేష్, జిల్లా శివ, ఆకారపు శివ, కళ్యాణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో బూత్ కమిటీల ఎన్నిక

గుర్రంపోడు మండలం డిసెంబర్: 22 (జనంసాక్షి) కొప్పోలు గ్రామంలో బీజేపీ సర్పంచ్ గా గెలవడం ఖాయం.బీజేపీ రాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖులు గోలి మా సుధన్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య గారు.భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గుర్రంపోడు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో కొప్పల్ గ్రామంలో బూత్ నెం 46, 47 బూత్ లలో అధ్యక్షుడు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సభ్యత్వ సహప్రమ్ముకు గోలి మసూదన్ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ కొప్పోలు గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల్లో బిజెపి జెండాని ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు... ఈ నియామక పత్రాలను బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య గారు, మరియు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ గారు, మండల ప్రధాన కార్యదర్శి ముసుకు పృద్వి గారు,అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు తేలకుంట్ల రవి యువమోర్చా మండల అధ్యక్షుడు తూటిపల్లి రామకృష్ణ గారు, వెంకటేష్ నాగరాజు శివశంకరాచారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు గా ఎన్నికైన వారు 46 వ బూత్ అధ్యక్షులు గా లిభైరబోయిన గణేష్లి 47 వ బూత్ అధ్యక్షులు సింగం నరేష్ ,గారిని ఎన్నుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రామంలోని బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## కాంగ్రెస్ నేత బుసిరెడ్డి వెంకట్ రెడ్డి

వేములపల్లి,డిసెంబర్ 22 (జనంసాక్షి) ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో పేదలకు వరంలా ఆదుకుంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బుసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన బొమ్మకంటి అంతయ్య ఇటీవల అనా రోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ప్రభుత్వఆర్థిక సహకారం కోసం ముఖ్యమంత్రి సహానిధికి దరఖాస్తుచేసుకున్నాడు.మిర్యాలగూడ శాసనసభ్యులుబత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బొమ్మకంటి అంతయ్య కు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతోకలిసిలబ్ధిదారునికిఅందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య నాయకులు బొంత పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భానుపురి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని భానుపురి ప్రీమియర్ లీగ్ సీజన్ 1 రాష్ట్ర స్థాయి పోటీల మొదటి బహుమతి లక్ష రూపాయల దాత శ్రీరామ్ సాయిరాం అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన భానుపురి ప్రీమియర్ లీగ్ సీజన్-1 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడాకారులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకుని తమ ఆటకు పదును పెట్టుకోవాలన్నారు.లక్ష రూపాయల బహుమతితో పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి క్రీడలు ఏర్పాటు చేసుకున్న క్రీడాకారులను అభినందించారు.పది రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలకు రాష్ట్ర వ్యాప్తంగా 27జట్లు రావడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.సాయిరాం పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి దాత గ్లోబల్ కంటి ఆసుపత్రి వైద్యులు నాతాల క్రాంతికుమార్ రెడ్డి, ఉయ్యాల ఉపేందర్, హెడ్ కానిస్టేబుల్ బోస్క సుధాకర్, ఆర్గనైజర్స్ సతీష్, శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## సరస్వతి పుత్రునికి మధుసూదన్ అమృతవల్లి దంపతుల సహకారం

### పీజీ,పూర్తి చేసేందుకు రూ.40 వేలు నగదు సహాయం

మాడ్గులపల్లి,డిసెంబర్ 22 (జనంసాక్షి) నిరుపేద కుటుంబానికిచెందినయువకుడికిచదువు పైనఉన్నటువంటి శ్రద్దను చూసి సరస్వతిదేవి సంబరపడి అక్కునచేర్చుకున్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించేందుకు ధనలక్ష్మి కటాక్షం పొందలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థిఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకుముందుకు వచ్చి మరోసారి తమ దాతృత్వాన్ని ప్రదర్శించారు శ్రీసోమేశ్వరధార్మిక పరిషత్, చిరుమర్తి శివాలయం కమిటీ చైర్మన్ గజ్జి.మధుసూదన్-అమృతవల్లి, దంపతులు.మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నక్క నవీన్ తండ్రి నక్క సైదులు మృతి చెందడంతో ఎలాగో ఆలా ఉన్నత విద్యను పూర్తి చేశాడు. పీజీపూర్తి చేసేందుకు అవసరమైన డబ్బులు లేక ఇబ్బందిపడుతున్నాడు.స్థానికుల ద్వారా విషయంతెలుసుకున్న గ్రామానికి చెందిన సామజిక వేత్తశ్రీసోమేశ్వర ధార్మికపరిషత్ అధ్యక్షులు, శివాలయ కమిటీ చైర్మన్ గజ్జిమధుసూదన్-అమృతవల్లి దంపతులు నక్క నవీన్ నాలుగు సంవత్సరాలు బీటెక్ పూర్తి చేసేందుకు ప్రతి ఏడాది రూ.10,000 ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. శనివారం ఈ ఏడాది అందించనున్న రూ.10,000, రూపాయల నగదును శ్రీసోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు గజ్జి మధుసూదన్ చేతులమీదగా అందజేశారు. నక్క నవీన్ పీజీ పూర్తి చేసేందుకు 40 వేలు నగదు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినశ్రీసోమేశుధార్మిక పరిషత్ అధ్యక్షుడు, శివాలయం కమిటీ చైర్మన్, గజ్జి మధుసూదన్ - అమృతవల్లి దంపతులకు నవీన్ తో పాటు నవీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయగా గ్రామస్తులు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోమేశ్వర ధార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటాచారి,తో పాటు వల్లోజు ప్రసాద్, గొట్టిపర్తి బచ్చయ్య, అవిరెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల పరిరక్షకుడు పివి రావు



### శ్రామిక వర్గ అభ్యున్నతికి కృషిచేసిన కాకా వెంకటస్వామి

### ఘనంగా నివాళులు అర్పించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ కుశంగల రాజు

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (జనం సాక్షి):
రాజ్యాంగ హక్కుల పరిరక్షకుడు పివి రావు , శ్రామిక వర్గం కోసం నిరంతరం పోరాడిన కాకా వెంకటస్వామి లు అంటూ ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ కుశంగల రాజు కొనియాడారు. పివి రావు 19 వ వర్ధంతి, కేంద్ర మాజీ మంత్రి సిడబ్ల్యుసి మెంబర్ గడ్డం వెంకటస్వామి( కాక) 10వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆరాటం తో పోరాటాలు చేసిన మహనీయులు అని కీర్తించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించి తప్పించారని ఆ క్రమంలో అందరం భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాల జర్నలిస్టు అసోసియేషన్ కో కన్వీనర్ దొంత సత్యం మాట్లాడుతూ, ఐక్యతతో నే హక్కుల సాధన జరుగుతుందని, మహనీయుల ఆదర్శంగా పోరాటానికి ముందుకు సాగాలని కోరారు . కార్యక్రమంలో రావుల సుధాకర్ రాజు, బొంతల నర్సింగరావు, దొనకొండ నర్సింగరావు, నిలుగొండ శివ, సంగిశెట్టి స్వామి దాస్, మాదాసు వినోద్, పడిగం కిషన్, భాజా స్వామి,ఉద్యోగ సంఘ నాయకుడు ఉప్పల నరసయ్య, జిల్లా నాయకులు రాసవల్ల సుదర్శన్, సత్యనారాయణ, తుక్కపురం సుమన్, నిలుగొండ కృష్ణ, బెర గణేష్ మాల మహానాడు నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామికి ఘన నివాళి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తుందని అన్నారు. వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవో కార్యదర్శి దున్న శ్యామ్, హాస్టల్ వార్డెన్లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు..

### నీటిపారుదల శాఖ డివిజన్ మర్రిగూడ కార్యాలయంలో క్రీస్తు జననము క్రిస్మస్ పండుగ

### నీటిపారుదల శాఖ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేడి జయరావు

మర్రిగూడ, డిసెంబర్ 22,( జనంసాక్షి)
ఘనంగా ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు...అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రపంచవ్యాప్తంగా జరుపుకునేటువంటి క్రీస్తు జననము క్రిస్మస్ పండుగ యొక్క ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు నీటిపారుదల శాఖ డివిజన్ నెంబర్ 11 మర్రిగూడ ఆఫీస్ కార్యనిర్వాహక ఇంజనీర్ భూక్య రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా కోశాధికారి మేడి జయరాములు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జనన సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా దేవుడు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె కాసిం,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ కె.నాగయ్య,డివిజన్ ఆఫీస్ సూపర్డెంట్ రవీందర్,అంజిబాబు పాల్గొన్నారు,

# మహాలక్ష్మమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### - బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



చందంపేట జనం సాక్షి డిసెంబర్ 22
మహాలక్ష్మమ్మ అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం తెల్దెవరపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ......దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యసాని రాజవర్ధన్ రెడ్డి, జర్పుల లోక్యా నాయక్, రమావత్ మోహన్ కృష్ణ,గణేష్,తరి గోవర్ధన్, రమావత్ తులిసిరామ్, వాడిత్య బాలు, తదితరులు ఉన్నారు



సీనియర్ పాత్రికేయుడు సురేష్ రెడ్డి భౌతిక కాయం వద్ద కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

## భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ



రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి) :
సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ ఎన్.జి కళాశాల మైదానంలో ఈనెల 30న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ మాట్లాడారు. నాడు స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని ఉద్యమం చేసిన పార్టీ సిపిఐ అని, ఫ్యూడల్ వ్యవస్థ విముక్తి కొరకు, పీడిత వర్గాల విముక్తి కోసం అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. భారతదేశం లో మొట్టమొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ కొరకు అమరులయ్యారని అన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షునిగా వెంకటేష్



చిట్యాల డిసెంబర్ 22(జనం సాక్షి)
మాల మహానాడు చిట్యాల మండల అధ్యక్షునిగా దాసరి వెంకటేశ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి నియామక పత్రాన్ని అందజేసారు. నూతనంగా ఎన్నికైన దాసరి వెంకటేశ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన శేపూరి యాదయ్య, గాలి చంద్రయ్య, అనిమల్ల అశోక్, తీగల కిరణ్, మంచాల గణేష్, దాసరి గోపాల్ లకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన బాధ్యతను వమ్ము చేయకుండా మాలల హక్కుల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, డిసెంబర్ 22 (జనంసాక్షి):
పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఎండి మోసబ్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ లో పట్టణ కేంద్రానికి చెందిన ఎండి బద్రుద్దీన్ కూతురు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బొడ్డు అల్లయ్య, లవణం రాము, రామిని లక్ష్మణ్, ఎండి అజాజ్, బాసాని రాజు, కల్లూరి నరేష్, ఎండి అంజాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

